బడుగుల రారాజు పాపన్న గౌడ్

నెల్లికుదురు: బడుగుల రారాజు బహుజనుల రాజ్యాధికార పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఆదివాసి వైస్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్ కొనియాడారు. ఆదివారం పాపన్న గౌడ్ వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, నాయకులు గడ్డం యాలాద్రి గౌడ్, ఉపేందర్ గౌడ్, కృష్ణయ్య గౌడ్, నాయకులు హెచ్ వెంకటేశ్వర్లు, పెరుమాండ్ల గుట్టయ్య, వెంకట నాయక్ పాల్గొన్నారు.

నర్సింహులపేట: మండల కేంద్రంలోని చౌరస్తాలో పాపన్న వర్ధంతి వేడుకలను గౌడ కులస్తులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, శ్రీకాంత్, యాదగిరి, ప్రభాకర్, వెంకన్న, రవి, లలిత పాల్గొన్నారు.

కురవి: సీరోలు మండలం చింతపల్లి గ్రామంలో పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జెరిపోతుల రంగన్నగౌడ్, కొంపెల్లి సైదులుగౌడ్, సతీష్‌గౌడ్, మడ్డి వీరన్న, సత్యనారాయణ, దొంతగాని వీరన్న, రామన్న, తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం: మండల కేంద్రంలో సర్వాయి పాపన్న వర్ధంతి కార్యక్రమాన్ని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్, ప్రభాకర్‌గౌడ్, రవిగౌడ్, ప్రశాంత్, యాకమూర్తి పాల్గొన్నారు.


నెల్లికుదురు: పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బెల్లయ్య నాయక్


నర్సింహులపేటలో..


కురవి: చింతపల్లిలో..

క్లుప్తంగా

రంజాన్ కిట్ల పంపిణీ



మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలో మైనార్టీ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మహమ్మద్ ఇమాముద్దీన్ రంజాన్ పండుగను పురస్కరించుకొని కళాశాల సిబ్బందికి పద్దెనిమిది రకాల వస్తువులతో కూడిన ప్రత్యేకమైన రంజాన్ కిట్లను ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది సదీర్ షేక్, జహీదా, కుతిజ, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



తొర్రూరు: డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2003–05 ఇంటర్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో ఉంటున్న పూర్వ విద్యార్థులంతా ఒక్కచోట చేరి ఆడిపాడి సందడి చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ రమేష్, పూర్వ అధ్యాపకులు గిరిధర్, స్వామి, లక్ష్మయ్య, మంజుల, బిక్షపతి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

బేబక్క ఆశయ సాధనకు ఉద్యమించాలి



నెహ్రూసెంటర్: విప్లవ ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించిన బేబక్క మృతి విప్లవ ఉద్యమానికి తీరని లోటని, ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఎస్‌డీఎల్‌సీ కార్యదర్శి రాంచంద్రయ్య అన్నారు. పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బేబక్క సంతాప సభను ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జు దేవేందర్, అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి చారీ హరీశ్, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు బట్టు చైతన్య, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు గుజ్జు కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

చైర్మన్ పదవి ఎస్సీలకు ఇవ్వాలి



కురవి: శ్రీవీరభద్రస్వామి ఆలయ చైర్మన్ పదవిని ఎస్సీలకు ఇవ్వాలని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ ఎల్.విజయ్‌కాంత్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బీఎస్పీతోపాటు టీడీపీ, వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీరభద్రస్వామి ఆలయ చైర్మన్ పదవిని ఇప్పటి వరకు ఎస్సీలకు ఇవ్వలేదన్నారు. ఎస్సీలకు చైర్మన్ పదవి ఇచ్చేంత వరకు పోరాటం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాగన్న, పరశురాములు, ఉపేందర్, శ్రీనివాస్, సయ్యద్ ఖాజా పాల్గొన్నారు.

పరీక్ష సమయంలో బస్సులు నడపాలి

గార్ల: 10వ తరగతి పరీక్ష సమయం ముందు, పరీక్ష ముగిసిన సమయాల్లో విద్యార్థులకు ఆర్టీసీ బస్సులు నడపాలని పీడీఎస్‌యూ జిల్లా నాయకులు ఎం.మహేష్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు తాగునీరు, ఫ్యాన్లు, లైటింగ్ సౌకర్యం కల్పించాలని కోరారు. పరీక్షా కేంద్రాలను ప్రతీరోజు జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలని, ఒక్క నిమిషం ఆలస్యమైన నిబంధన ఎత్తివేయాలని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో బిచ్చు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

బయ్యారం: మండలంలోని నామాలపాడులో ఉన్న ఏకలవ్య పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశాలకు గాను దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ కె.రవిబాబు అన్నారు. ఆదివారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటనను విడుదల చేశారు. 6వ తరగతిలో బాలికలకు 30, బాలురకు 30సీట్లతోపాటు 7నుంచి 9 వరకు మిగిలిన సీట్లలో ప్రవేశాలకు ఈనెల 20 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. సీబీఎస్‌ఈ పద్ధతిలో బోధన నిర్వహించటం జరుగుతందని దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులకు మే 7న అర్హత పరీక్ష ఉంటుందన్నారు.

సన్మానం

గంగారం: ములుగు జిల్లా కేంద్రంలో బీజేపీ బూత్‌స్థాయి సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో గంగారం మండల బీజేపీ మండల అధ్యక్షుడు జనగాం వెంకన్నను బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్, మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు శాలువాతో ఘనంగా సన్మానించారు.

పేపర్ లీకేజీ నిందితులను శిక్షించాలి

గార్ల: టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ నిందితులను కఠినంగా శిక్షించాలని బహుజన్ సమాజ్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు బాదావత్ ప్రతాప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గార్లలో ఆయన మాట్లాడారు. పేపర్ల లీకేజీతో రాష్ట్రంలో 30లక్షల మంది విద్యార్థుల జీవితాలు చీకటిమయమయ్యాయని పేర్కొన్నారు. పేపర్ లీకేజీలో ఎంత పెద్దవారైనా వదిలి పెట్టకుండా కఠిన శిక్షలు అమలు చేయాలన్నారు. సమావేశంలో బీఎస్పీ మండల అధ్యక్షులు అజ్మీర వెంకన్న, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంతారావు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రతాప్

మోదీ విధానాలతో కార్పొరేట్‌కు ప్రయోజనం


మాట్లాడుతున్న జనార్దన్

నెహ్రూసెంటర్: కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ విధానాలతో కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూరుతుందని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్దన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బట్టు అంజయ్య భవన్‌లో ఆదివారం సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ.. అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచి పెడుతున్నారని దుయ్యబట్టారు. ఈ నెల 16, 17, 18 తేదీలలో ఏపీ రాష్ట్రంలోని తిరుపతిలో జరుగనున్న ఐఎఫ్‌టీయూ అఖిల భారత 7వ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోటేష్, లింగ్యా, జబ్బార్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రం

నెహ్రూసెంటర్: కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న అన్నారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా నాగన్న మాట్లాడుతూ.. సంఘటిత, అసంఘటిత, కష్టజీవులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలే వారి హక్కులను, చట్టాలను తుంగలో తొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 5న జరుగనున్న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో బానోత్ శంకర్, రాము, లాలు, వెంకన్న, యాకన్న, గౌస్, నాగరాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్ : చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మహబూబాబాద్ మండలంలోని జర్పుల తండా గ్రామంలో ఆదివారం సీపీఎం, కేవీపీఎస్ ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చేపూరి గణేష్, భాష్యా, నాయకులు పాల్గొన్నారు.

కేసముద్రం: మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఈనెల 5న చేపట్టే చలో ఢిల్లీ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి జయరాజ్, ఐలయ్య, నరేష్ పాల్గొన్నారు.


నెహ్రూసెంటర్: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

పెద్దవంగర: పదో తరగతి పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానుండడంతో మండల కేంద్రంలో నిర్వహించే పరీక్ష కేంద్రంలో అన్ని ఏర్పాట్లు చేశామని ఎంఈఓ రాము తెలిపారు.

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

గార్ల: గార్లలో 10వ తరగతి పరీక్షల నిర్వహణకు 2పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ బి పూల్‌చంద్ ఆదివారం తెలిపారు. గార్ల బాలికోన్నత పాఠశాల, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. 2 పరీక్షా కేంద్రాల్లో 356 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారని వెల్లడించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్సై బానోత్ వెంకన్న తెలిపారు.

చిన్నగూడూరు: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ పూల్‌చందు తెలిపారు. నేటి నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం 156 విద్యార్థులు హాజరవుతారని తెలిపారు.

సర్పంచ్‌కి సన్మానం

డోర్నకల్: రాష్ట్రస్థాయి ఉత్తమ పంచాయతీ అవార్డు అందుకుని చాప్లాతండాకు వచ్చిన సర్పంచ్ బానోత్ పాండునాయక్‌ను ఆదివారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

'మట్టల ఆదివారం' వేడుకలు


డోర్నకల్‌లో..


మహబూబాబాద్ రూరల్: మట్టలతో ప్రదర్శన చేస్తున్న క్రీస్తు ఆరాధకులు


కేసముద్రంలో..


దంతాలపల్లిలో..

జిల్లా వ్యాప్తంగా క్రిస్టియన్ సోదరులు ఆదివారం మట్టల పండుగా ఘనంగా నిర్వహించారు. ఈత చెట్ల మట్టలు పట్టుకొని దేవుని నినాదాలతో గ్రామాల్లో తిరిగారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. లోక రక్షణార్థం క్రీస్తు జననం జరిగిందని ఎల్షద్దాయ్ చర్చ్ పాస్టర్ అనుదీప్ అన్నారు. - సాక్షి నెట్‌వర్క్

ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం


తొర్రూరు రూరల్: సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు


మహబూబాబాద్ రూరల్: దామ్యతండాలో ప్రారంభిస్తున్న సర్పంచ్

తొర్రూరు రూరల్: గ్రామీణ ప్రాంతాల్లోని వాడవాడన సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తూ ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దడమే మంత్రి ఎర్రబెల్లి లక్ష్యమని ఎంపీపీ తూర్పాటి అంజయ్య, జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని కంఠాయపాలెం గ్రామంలో రూ.70లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ నరెడ్ల శ్రీపాల్‌రెడ్డి, ఎంపీటీసీ పల్లె దేవమ్మ, నాయకులు మల్లేశం, రాజు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి

మహబూబాబాద్ రూరల్: ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని దామ్యతండా సర్పంచ్ బానోత్ మీరాదామునాయక్ అన్నారు. గ్రామంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు పనులను ఆదివారం సర్పంచ్ మీరాదాము నాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోత్ కల్యాణ్‌మోహన్, వార్డు సభ్యులు వెంకన్న, బీముడు, శ్రీను, కోఆప్షన్ సభ్యుడు బానోత్ చిన్న లింగ్యా, నవీన్ పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి సహకరిస్తాం


విరాళం అందజేస్తున్న నెహ్రూనాయక్

డోర్నకల్: గ్రామాల్లో నూతన ఆలయాల నిర్మాణం, ఆలయాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మాళోత్ నెహ్రూనాయక్ తెలిపారు. మండలంలోని తెల్లబండతండా గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్రకుంటతండాలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి, మారెమ్మతల్లి ఆలయాల నిర్మాణాలకు ఆదివారం నెహ్రూనాయక్ రూ.50వేల విరాళం అందజేశాడు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనంతుల ఉపేందర్‌గౌడ్, బానోత్ శ్రీనివాస్, మాళోత్ బాబ్జీ, స్థానికులు బాబ్జీ, చందు, సర్వాన్ తదితరులు పాల్గొన్నారు.

ట్రస్ట్ ద్వారా కుట్టు మిషన్ల పంపిణీ

మహబూబాబాద్ అర్బన్: మహిళా అభివృద్ధికి సాదుల ముత్తయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సహాయ సహకారాలు నిరంతరం అందిస్తామని ట్రస్టు చైర్మన్ సాదుల సారంగపాణి, కార్యదర్శి సాదుల ప్రకాష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ట్రస్ట్ భవన్‌లో ఎనిమిది మంది మహిళలకు స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్లు ట్రస్టు చైర్మన్ సాదుల సారంగపాణి, కార్యదర్శి సాదుల ప్రకాష్ ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సలహాదారులు, కేంద్ర ప్రభుత్వ సహా న్యాయవాది శ్రీనివాస్, కార్యదర్శులు సాదుల మనోజ్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.


కుట్టు మిషన్ అందజేస్తున్న ట్రస్ట్ నిర్వాహకులు

త్యాగమూర్తుల ఆశయాలు కొనసాగించాలి


నివాళులర్పిస్తున్న నాయకులు

మహబూబాబాద్ రూరల్: స్వాతంత్య్రం కోసం ప్రాణత్యాగం చేసిన వారి ఆశయాలను కొనసాగించాలని స్వాతంత్య్ర సమరయోధులు నూకల లింగారెడ్డి, స్వాతంత్య్ర సమరయోధుల సంఘం లీగల్ అడ్వైజర్ భువనగిరి రవీంద్రగుప్తా కోరారు. ఆదివారం సంఘం ఆధ్వర్యంలో సంఘం జాతీయ నాయకులు జితేంద్ర సింగ్ ఆదేశాల మేరకు మహాత్మా గాంధీ విగ్రహానికి ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతినెల మొదటి ఆదివారం 10గంటల పది నిమిషాలకు నివాళులర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ నేత సింగు రమేష్, కమలమ్మ, గౌరెలమ్మ, ముత్తులింగం, మహేష్, వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో సురక్షిత కాన్పులు

చిన్నగూడూరు: ప్రభుత్వ ఆస్పత్రిలోనే మహిళలకు సురక్షితమైన కాన్పులు జరుగుతాయని ఉగ్గంపల్లి పీహెచ్‌సీ వైద్యులు ప్రవీణ్ అన్నారు. మండలంలోని ఉగ్గంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల కేంద్రానికి చెందిన గర్భిణి స్రవంతికి వైద్యాధికారి ప్రవీణ్ ఆదివారం సుఖ ప్రసవం చేశారు. అనంతరం 16 వస్తువులతో కూడిన కేసీఆర్ కిట్ అందజేశారు. కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ మాధవి, ఏఎన్‌ఎమ్ నర్సుబాయి, ఆశలు జ్యోతి, కల్పన తదితరులు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

విరాళం అందజేత

కేసముద్రం: మండలంలోని కాట్రపల్లిలో గల పురాతన శివాలయం అభివృద్ధికిగాను, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ దామరకొండ ప్రవీణ్‌కుమార్, పుష్ప దంపతులు ఆదివారం మండలంలోని అమీనాపురం గ్రామంలో ఆ గ్రామపెద్దలకు రూ.10,116ల విరాళాన్ని అందజేశారు. రవీందర్, సూరయ్య పాల్గొన్నారు.

9న రాంజీగోండ్ వర్ధంతి

కొత్తగూడ: అన్ని ఆదివాసీ గ్రామాల్లో ఈనెల 9న ఆదివాసీ ఉద్యమ నాయకుడు రాంజీగోండ్ వర్ధంతిని జరుపుకోవాలని తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి ఆదివారం కోరారు. సమావేశంలో రాజు, బాబి, లక్ష్మినారాయణ, జీవన్, సమ్మయ్య పాల్గొన్నారు.

పట్టుదలతో చదవాలి

మరిపెడ రూరల్: పదో తరగతి మొదటి మెట్టు అని, విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర నాయకులు భూక్య ప్రవీణ్‌నాయక్ అన్నారు. మరిపెడ మండలం దంట్లకుంటతండాలో ఆదివారం ప్రవీణ్‌నాయక్ మాట్లాడారు. గురువులు, తల్లిదండ్రుల కలలు సాకారం అయ్యేలా ఎస్సెస్సీలో 10/10 జీపీఏ సాధించాలన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్‌వీ నాయకులు విజయ్, సచిన్, తరుణ్, శశి, శివ, వసంత్ పాల్గొన్నారు.

ఇంటింటికి వెళ్లి పిలవాలి

కురవి: సీరోలు మండల కేంద్రంలో ఈనెల 7వ తేదిన జరగబోయే బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి నాయకులు ఇంటింటికి వెళ్లి కార్యకర్తలను, ప్రజలను పిలవాలని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు బజ్జూరి పిచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం సీరోలు మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ ముండ్ల రమేష్, రామనాథం, రమేష్, బోజ్యా నాయక్, వెంకన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్ల పంపిణీ

దంతాలపల్లి: మండలకేంద్రంలో గల జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఆదివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనువాస్ 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశాడు.

బద్దిపోచమ్మ తిరుగువారం పండుగ

గూడూరు: మండల కేంద్రంలోని సనాతన శివాలయం అనుబంధంగా పాకాలవాగు ఒడ్డున నిర్మించిన బద్ది పోచమ్మతల్లి ప్రథమ వార్షికోత్సవ తిరుగువారం పండుగను ఆదివారం వైభవంగా జరుపుకున్నారు. ఉదయం 8గంటలకు ఆలయ స్థల దాత బీరం శ్రీపాల్‌రెడ్డి దంపతులు మొదటి బోనం సమర్పించగా, భక్తులు మేళతాళాలతో ఆలయం చేరుకొని బోనాలు చెల్లించారు.

పెంచిన ధరలు తగ్గించాలి



దంతాలపల్లి: కేంద్రం పెంచిన నిత్యావసర ధరలకు వ్యతిరేకంగా ఆదివారం మండల కేంద్రంలో అఖిల భారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. సంఘం తొర్రూరు డివిజన్ అధ్యక్షుడు ఊడుగుల లింగన్న మాట్లాడుతూ.. ధరలు తగ్గించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవన్నారు. కార్యక్రమంలో నాయకులు భిక్షపతి, సహజన్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

కొత్తగూడ: సీపీఐ(ఎంఎల్), న్యూడెమోక్రసీ సీనియర్ నాయకురాలు బేబక్క సంతాప సభ వాల్‌పోస్టర్లను ఆదివారం మండల కేంద్రంలో పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా రైతుకూలీ సంఘం మండల నాయకుడు యాదగిరి యుగేందర్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 10వ తేదీ వరకు నిర్వహించే సంతాప సభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు శ్రీశైలం, సూర్యం, నరేష్, చేరాలు, సదయ్య, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో మృతి

డోర్నకల్: మండలంలోని ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన పగిడిపాల బిక్షమయ్య(72) ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందాడు. గ్రామంలో క్షౌ ర వృత్తి చేసుకుంటూ బిక్షమయ్య జీవనం కొనసాగిస్తుండేవాడు. జిల్లా నోపా బాధ్యులు యాదగిరి, దయానంద్, దుర్గయ్య, మల్లికార్జున్, కృష్ణమూర్తి, తదితరులు నివాళులర్పించారు.

'డబుల్' ఇళ్ల కేటాయింపులో గోల్‌మాల్

నెల్లికుదురు: మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామంలో మంజూరైన 25 డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపులో గోల్‌మాల్ జరుతున్నట్లు వార్డు సభ్యులు కోల భిక్షం, పెరుమాండ్ల శ్రీధర్ ఆరోపించారు. ఆదివారం వారు మాట్లాడుతూ.. అన్నివర్గాల పేదలకు కేటాయించాల్సిన ఇళ్లు సర్పంచ్, ఉపసర్పంచ్ ఎలాంటి గ్రామ సభలు నిర్వహించకుండానే అనర్హులకు కేటాయించారన్నారు. కలెక్టర్ విచారణ జరిపి అర్హులకు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు ప్రభాకర్, శంకర్, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎడ్లబండిని ఢీకొట్టిన టిప్పర్

కేసముద్రం: ఇంటి ముందు నిలిపిన ఎడ్లబండిని, అటుగా వెళ్తున్న టిప్పర్ అదుపుతప్పి ఢీకొట్టిన సంఘటన మండలంలోని అమీనాపురం గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సురేందర్ రెడ్డి అనే రైతు తన ఇంటి ముందర ఎప్పటిలాగే ఎడ్లబండిని నిలిపాడు. ఈ క్రమంలో కేసముద్రం నుంచి కల్వల గ్రామం వైపు వెళ్తున్న టిప్పర్ అదుపు తప్పి ఢీకొట్టడంతో ఎడ్లబండి ధ్వంసమైంది. సంఘటన జరిగిన స్థలంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పినట్లయింది.

ఏఎంసీ వైస్ చైర్మన్‌కు సన్మానం



మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ గుండా రాజశేఖర్ (పోతురాజు)ను జిల్లా కేంద్రంలోని శ్రీసాయి మందిరం ఆవరణలో ఆదివారం రాత్రి ఘనంగా సన్మానించారు.

ఆత్మీయ సమ్మేళనానికి తరలిన నాయకులు

మరిపెడ రూరల్: మరిపెడ మండల కేంద్రం లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్‌లో డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ఆధ్వర్యంలో తలపెట్టిన ఆత్మీయ సమ్మేళనానికి మండలంలోని పలు గ్రామాల నుంచి బీఆర్‌ఎస్ శ్రేణులు వందలాది మంది ఆదివారం తరలివెళ్లారు. కార్యక్రమంలో అజ్మీర హరి, ఎంపీటీసీ జక్కినారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు మామిడాల మునేష్, బొల్లం నర్సయ్య, డీఎస్ రవి, తదితరులు ఉన్నారు.

గార్ల వాసికి ఉగాది పురస్కారం



గార్ల: గార్లకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు పంజాల ఐలయ్య ఆదివారం హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభలో ఉగాది మహానంది జాతీయ పురస్కారంను డాక్టర్ దైవజ్ఞ శర్మ, గిన్నిస్ వరల్డ్ రికార్డు గ్రహీత వంగాల శాంతికృష్ణ ఆచార్య చేతుల మీదుగా అందుకున్నాడు. ఐలయ్యను జాతీయ పురస్కారం మహానంది జ్ఞాపిక, ప్రశంసపత్రంతో వారు ఘనంగా సత్కరించారు.

మహేష్‌శర్మకు జాతీయ పురస్కారం

తొర్రూరు రూరల్: మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన దీగోజు మహేష్‌శర్మ వాస్తు జ్యోతిష్య పురోహిత సేవా రంగంలో విశిష్టమైన సేవలు అందించినందుకు గాను తెలుగు వెలుగు సాహితి వేదిక వారి ఆధ్వర్యంలో మహానంది జాతీయ పురస్కారాన్ని ఆదివారం అందించారు.